# బిజెపి రాష్ట్ర కార్యవర్గంలో నగరూరు రాఘవేంద్ర

కర్నూలు | నంద్యాల
వార్త
10 అక్టోబర్ , 2023 మంగళవారం పేజీలు 4

**: రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకోవడంతో జిల్లాలోని బిజెపి నాయకుల హర్షం**



కర్నూలు విద్య, అక్టోబరు 9, ప్రభాతవార్త:

కర్నూలు జిల్లాకు చెందిన నగరూరు రాఘవేంద్రకు బిజెపి రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకోవడంతో జిల్లాలోని బిజెపి నాయకులు హర్షం వ్యక్తు చేస్తున్నారు. తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిగా చేసిన నగరూరు రాఘవేంద్ర ప్రజలకు సుపరిచితుడే. ఈసందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ తనను రాష్ట్ర కార్యవర్గంలో సభ్యుడిగా నియమించినందుకు పార్టీ ప్రసిడెంట్ పురంధేశ్వరీకి, మంత్రి మధుకర్, బిజెపి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైన నగరూరు రాఘవేంద్రను బిజెపి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసిబి వలలో చిక్కిన.. అవినీతి చేపలు..!

**- ఆదోని మున్సిపల్ కార్యాలయంలో ఏసిబి అధికారులు దాడులు**
**- అవినీతి అధికారులను పట్టుకున్న ఏసిబి అధికారులు**

ఆదోని, అక్టోబరు 9, ప్రభాతవార్త

ఏసిబి వలలో చిక్కిన అవినీతి చేపలు. మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లను పట్టుకున్న ఏసిబి డీఎస్పీ వెంకటాద్రి బృందం. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కర్నూలు జిల్లా ఏసిబి డీఎస్పీ వెంకటాద్రి ఆద్వర్యంలో ఐదుమంది సిఐల బృందం తేజేశ్వరరావు, ఎంబి కృష్ణరెడ్డి, వంశీనాథ్, ఇంతియాజ్ భాష, కృష్ణయ్య, ఎస్ఐ సుబ్బరాయుడు, సిబ్బంది సోమవారం మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ కృష్ణ చరణ్, మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ మహాలక్ష్మి ఈ ముగ్గురు కలిసి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శ్రీనివాసులు అనే ఉపాధ్యాయుడు ద్వారా నాన్‌ట్రయిల్ సర్టిఫికేట్ మంజూరు కొరకు రూ.30000లు డిమాండ్ చేయగా మొదట రూ.5వేలు ఇచ్చి ఆ తర్వాత రూ.10వేలు ఇచ్చే సమయంలో కర్నూలు ఏసిబి డీఎస్పీ వెంకటాద్రిని ఆశ్రయించగా కర్నూలు ఏసిబి డీఎస్పీ వెంకటాద్రి మరియు ఐదుమంది సిఐల బృందం డబ్బులు ఇస్తుండగా చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది. ఏసిబి డీఎస్పీ వెంకటాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ సేవలకు లంచాలు అడిగితే 14400కి ఫిర్యాదు చేయాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలియజేశారు. అలాగే ఈ ముగ్గురిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.





# 'రా' రెత్తిస్తున్న భానుడు..!

- రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణతాపం..
- ముఖం చాటేసిన వరుణుడు..
- నై..నై అంటున్న నైరుతీ..
- వర్షం కోసం అవస్థలు పడుతున్న రైతన్న..





"రుతువుల ప్రకారం చూస్తే ప్రస్తుతం ఇది వర్షా రుతువు.. కానీ ఎండలు మాత్రం వేసవిని తలపిస్తున్నాయి.. రోజు రోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు.. గడిచిన కొన్ని రోజులుగా వరుణుడు ముఖం చాటేయడంతో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండడంతో ఉష్ణతాపం పెరుగుతూ వస్తోంది..దీంతో ఏ రోజుకారోజు 2 నుండి 4 డిగ్రీల మేర ఉష్ణోగ్రతల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది.. సాధారణంగా 32 నుండి 34 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా ప్రస్తుతం 38 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.. ఆది, సోమవారాల్లో కోసిగి తదితర ప్రాంతాల్లో 38.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ ద్వారా తెలుస్తోంది.. ఇక నైరుతీ రుతుపవనాలు మాత్రం నై..నై.. అంటూ నిష్క్రమిస్తున్న సమయంలో వర్షాలు తక్కువగా పట్టడంతో రవి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు"..

కోసిగి, ప్రభాతవార్త :

ఎండల తీవ్రతకు బయటకు రావాలంటేనే ప్రజలు భయపడాల్సిన పరిస్థితి నెలకుంది.. జిల్లాలో ఆది, సోమవారాల్లో భానుడు తన ప్రతాపాన్ని చూపించడంతో గరిష్టంగా 38.5 శాతం ఉష్ణోగ్రతలు నమోద య్యాయి.. మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు ప్రజలు ఎండ తీవ్రతకు అల్లాడిపోతున్నారు.. మరీ ముఖ్యంగా వ్యక్తిగత పనులపై బయటకు వెళ్లేవారు, వచ్చేవారు ఉక్కపోతకు గురవుతున్నారు.. ప్రస్తుతం పగటి పూట అందులోనూ మధ్యాహ్నం బయటకు వెళ్లాలంటే భయపడాల్సి వస్తుందని పలువురు చెబుతున్నారు.. ఇంట్లో ఉన్న ఫ్యాన్, కూలర్, ఏసీ ఏదో ఒకటి వినియోగించుకోవం లేకుండా ఉండలేక పోతున్నారు.. సాయంత్రం 6 గంటలు దాటిన తరువాత వాతావరణం మాత్రం కాస్తా చల్లబడుతూ కనిష్టంగా 27 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ తెలుపుతోంది..

• వివరాలు 2లో

## దసరా మహోత్సవాలకు.. ప్రముఖులకు అహ్వానం..!



శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్09, ప్రభాతవార్త

శ్రీగిరిక్షేత్రంలో అక్టోబర్ 15 నుండి 24 వ తేది వరకు దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్న నేపధ్యాంలో శ్రీశైలం కార్య నిర్వహణాదికారి డి.పెద్దిరాజు సోమవారంనాడు విజయవాడలో ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కలసి ఉత్సావాలకు ఆహ్వానించడం జరిగింది. అదే విధంగా విద్యుత్, అటవీ, సైన్స్ ఆండ్ టెక్నాలజీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డిని కలసి ఉత్సావాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్బంగా ఇరువురు ప్రముఖులకు అర్చక స్వాములు వేద అశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేయడం జరిగింది.



# అంగన్‌వాడీ కేంద్రాల నిర్లక్ష్యం..!



చాగలమర్రి, అక్టోబర్9, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భవతులకు, బాలింతలకు 0-5 సంవత్సరాల చిన్నారులు ఆరోగ్యంగా ఉండటానికి అలాగే పుట్టబోయే పిల్లలు అనారోగ్యంతో ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వారిందరికి పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నారు. అలాగే ప్రతినెల కేంద్రాల ద్వారా గర్భిణీలకు, చిన్నారులకు రోగనిరోధక టీకాలు వేస్తున్నారు. అయితే విధినిర్వహణలో ఇవేమి తమకేమి పట్టన్నట్లుగా అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, సహాయకులు నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. సోమవారం మండల కేంద్రమైన చాగలమర్రిలోని కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభాతవార్త పరిశీలించగా ఉదయం 9.45గంటల అయిన కూడా పిల్లలు లేకుండా కార్యకర్త, సహాయకురాలు మాత్రమే ఉన్నారు. ఓ అంగన్‌వాడీ కేంద్రంలో సహాయకురాలు మాత్రమే ఉన్నా కార్యకర్త, పిల్లలులేరు. కార్యకర్త రాలేదా అని సహాయకురాలిని ప్రశ్నించగా కూరగాయల కోసం వెళ్లిందని తెలపడం హాస్యస్పదంగా ఉంది. ఓ అంగన్‌వాడీ కేంద్రం ఉదయం 10గంటలు అయిన కేంద్రాన్ని తెరవలేదు. వీరు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణను నిర్లక్ష్యం వహిస్తున్న కార్యకర్తలు, సహాయకులకు పలుమార్లు మెమోలు ఇచ్చినా వీరి తీరు మారలేదని అధికారులు అంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పై పై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తే ఈవిధంగా పనిచేస్తారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం వహించబట్టే అంగన్‌వాడీ కార్యకర్తలల్లో మార్పురాలేదని పై అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# శ్రీశైల మల్లన్నకు సహస్ర దీపార్చనలు



శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్09 , ప్రభాతవార్త

శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామి అమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన, వెండి రథసేవలు నిర్వహించడం ఆనవాయితి. ఈ కార్యక్రమంలో దేవస్థానం అదికారులు, అర్చకస్వాములు, వేద, ఆగమ పండింతులు పాల్గోనా న్నరు.

## స్పందన సమస్యలకు.. సత్వరమే పరిష్కారం..!

**- స్పందన అర్జీలను నాణ్యతతో పరిష్కరిస్తాం**



కర్నూలు మున్సిపల్, అక్టోబరు 9, ప్రభాతవార్త:

స్పందనకు వచ్చే అర్జీలను నాణ్యతతో పరిశీలించి వాటికి సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని కర్నూలు నగర మేయర్ భార్గవ్‌తేజ అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వచ్చే అర్జీలను స్వీకరించారు. తుంగభద్ర కాలనీకి చెందిన రవికాంత్, ఇతరులు తమ కాలనీకి తాగునీటి సరఫరా, మురునీటి వ్యవస్థ సరిగా లేదని వీలైనంత త్వరగా ఈసమస్యను పరిష్కరించాలని కమిషనరును కోరారు. కరీమ్‌నగర్‌కు చెందిన రమేష్ తమ కాలనీ యందు సరైన మురుగునీటి వ్యవస్థ లేదని వీలైనంత త్వరగా పరిష్కరించాలని కమిషనరును అభ్యర్ధించారు. రోజా వీధికి చెందిన అయేషా తమకు గతంలో టిడ్కో ఇళ్లు మంజూరు చేశారు. ప్రభుత్వ నిర్ణిత రుసుం కూడ కట్టి వున్నామని కానీ ప్రస్తుత పరిస్థితుల వల్ల తాము మిగులు రుసుం కట్టలేమని తమకు కేటాయించి గృహం రద్దుచేసి తాము కట్టిన రుసుం తమకు తిరిగి ఇవ్వాలని కమిషనరును కోరారు. అదేవిధంగా విజయలక్ష్మీనగర్‌కు చెందిన రత్నమ్మ తమకు టిడ్కో ఇళ్లు మంజూరు అయిందిని ప్రభుత్వం నిర్ణయించిన రుసుం చెల్లించామని మిగిలిన రుసుంలు చెల్లించలేకపోతున్నామని మాకు కేటాయించిన టిడ్కో ఇళ్లు రద్దుచేసి తాము చెల్లించిన రుసుం తిరిగి మాకు ఇవ్వాలని కమిషనరును అభ్యర్ధించారు. ఈస్పందన కార్యక్రమంలో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనరు భార్గవ్‌తేజ, ఎస్‌ఈ వేణుగోపాల్, డిప్యూటి సిటి ప్లానర్ మోహన్‌కుమార్, ఎంహెచ్ఓ విశ్వేశ్వం రెడ్డి, మేనేజరు చిన్నరాముడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణత్యాగానికైనా సిద్ధం

**-27వ రోజు రిలేనిరాహారదీక్షలో భూమా**

నంద్యాల విద్య, అక్టోబరు 9, ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నంద్యాల్లో అరెస్టు అయి నెలరోజులు దాటిందని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎలాంటి అవినీతి అరోపణలు లేనప్పటికి అరెస్టు చేసి అక్రమంగా నిర్భందించిన ఈప్రభుత్వానికి బుద్ధిచెప్పేరోజు త్వరలో వస్తుందని అక్రమ అరెస్టులకు భయపడేది లేదని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదరుగా 27వ రోజు పట్టణంలోని స్వర్ణకారులు, పద్మశాలీలు, తోగటశాలీలు, కుర్మి శాలీలు కార్యకర్తలు పాల్గొన్నారు. రిలేనిరాహార దీక్షలో పాల్గొనే ముందు దీక్షా శిబిరం వద్ద కులమతాలకు అతీతంగా అందరి దేవుళ్ళ చిత్రపటాలకు 108 టెంకాయలు కొట్టి బెయిల్ మంజూరు కావాలని కోరారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి పార్టీ గెలుపొందడం ఖాయమని సర్వేలు చెబుతున్నాయన్నారు. సాయంత్రం 5 గంటలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీరాములు, ఎస్సీ రాష్ట్రసెల్ అధ్యక్షులు మద్దికెర కైలాష్, పట్టణ టిడిపి అధ్యక్షులు మణియార్ ఖలీల్‌లు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో జాకీర్‌వుశేన్, ప్రసాద్, ఆదినారాయణ, ఇస్మాయిల్, జయరాముడు, మాలిక్, కృష్ణ జనార్ధన్, శివయ్య, ఆచారి తదితరులు పాల్గొన్నారు.



## పేదవాడికి మెరుగైన ఆరోగ్యాన్ని అందించండి..

- జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపులను సద్వినియోగం చేయండి
- వైద్యాధికారులను అదేశించిన రాష్ట్ర ఐటి సెక్రెటరీ, జిల్లా స్పెషల్ అధికారి కోన శశిధర్



నంద్యాల, అక్టోబరు 9, ప్రభాతవార్త:

ప్రతిపేదవాడికి రూపాయ ఖర్చులేకుండా ఆరోగ్యాన్ని అందించడమే జగనన్నసురక్ష ఆరోగ్యపథకమని రాష్ట్ర ఐటి సెక్రెటరీ, జిల్లా స్పెషల్ అధికారి కోన శశిధర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని నంద్యాల్లో జరుగుతున్న జగనన్నఆరోగ్యసురక్ష క్యాంపులను నిర్వహణ పనితీరుతో జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టరేట్‌లోని విసి కాన ఫ్రెన్స్ హాల్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర బ్ంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఈ జగనన్న ఆరోగ్యసురక్ష కార్య క్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. వైద్యశిబిరాల్లో గుర్తించిన రోగులకు పరీక్షలు నామకావస్తే కాకుండా నిజనిర్ధారణ పరీక్షలు చేయాలని అదేశించారు. శిబిరాల్లో పెద్ద వ్యాధులకు గురయిన బాధితులను రెఫరల్ అసుపత్రులకు పంపడమే కాకుండా వాటిని ఫాలోఅప్ చేసే బాధ్యత డాక్టర్లు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో 128, అర్బన్ ప్రాంతాల్లో 7 వైద్యశిబిరాలు నిర్వహించామని జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి వివరించారు. ఈవైద్యశిబిరాల్లో 58 వేల మంది ఓపీ నమోదు అయిందన్నారు. దీర్ఘకాలిక రోగులను రెఫరల్ అసుపత్రులకు పంపామన్నారు. 15 రోజుల ముందు ఇంటింటికి సర్వే నిర్వహించి సంబంధిత రోగులను వైద య్యశిబిరాలకు తీసుకువచ్చినట్లు తెలిపారు. శిబిరాల సమీపంలో 108 వాహనాలను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. క్యాంపుల దగ్గర నిపుణులైన వైద్యులను నియమించాలని జిల్లా వైదా ్యధికారిని డా.రాగిరి వెంకటరమణను అదేశించారు. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.జఫ్రుల్లా, డిఆర్వో పుల్లయ్య, జడ్పి డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తమ్ముడు అవినాష్‌రెడ్డిని కాపాడడానికి.. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టాడు

**- మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు**

ఆదోని, అక్టోబరు 9, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బాబాయ్ హత్య కేసులో తమ్ముడు అవినాష్‌రెడ్డిని కాపాడడానికి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేశాడని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ మీనాక్షినాయుడు అన్నారు. తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆద్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద చేస్తున్న రిలేనిరాహార దీక్షలు సోమవారం 28వ రోజుకు చేరుకున్నాయి. బాబు కోసం మేము సైతం అంటూ తెదేపా అనుబంధ విద్యార్థి విభాగం టిఎన్ఎస్ఎఫ్ ఆద్వర్యంలో చంద్రబాబు అరెస్టుకు సంఘీభావంగా రిలేనిరాహార దీక్షల్లో కూర్చున్నారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమకు ఉరేసాడు..తల్లిని..చెల్లిని వదిలేశాడు, సిబిఐ, ఈడి బాబాయ్ హత్య కేసులో తమ్ముడు అవినాష్‌రెడ్డిని కాపాడడానికి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేశాడు, నీరు, నిధులు, నియామకాలను గాదిలి వదిలేశాడన్నారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడడానికి తెదేపా కార్యకర్తలు సిద్దంగా లేరన్నారు. ఈ దీక్షలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి బోయ తేజ, ఆదోని నియోజకవర్గ అధ్యక్షులు బెస్త జయసూర్య, ప్రధాన కార్యదర్శి బల్లేకల్ సూర్య, జగదీష్, రమేష్, నూర్, గణేష్, తాహిర్, అనిల్‌లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామస్వామి, రంగస్వామినాయుడు, బుద్దారెడ్డి, శివప్ప, రామకృష్ణ, జయరాం, చిట్టిబాబు, బాలాజీ, సుధాకర్, మల్లికార్జున, వీరేష్, అయ్యన్న, లక్ష్మీనారాయణ, రంగన్న, బాబు నాయుడు, కృష్ణారెడ్డి, మహేష్, వెంకన్న, అంజి, గోవిందప్ప, ఎల్లప్ప, ప్రహ్లాదరెడ్డి, గోపాల్, హనవాలు మా భాష, సైదుల్లా తదితరులు పాల్గొన్నారు.



## రాబోయే ఎన్నికల్లో.. ప్రజలే మీకు బుద్ధిచెబుతారు

**- టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి**

మంత్రాలయం, అక్టోబర్ 9, ప్రభాతవార్త:

రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీని ఓడించి ప్రజలే బుద్ధిచెబుతారని టిడిపి ఇంఛార్జ తిక్కారెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పరిపాలనలో విఫలమయ్యాడన్నారు. చంద్రబాబును అక్రమంగా జైలుకు పంపారన్నారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా, నన్ను ఎంఎల్‌ఏగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, అడివప్ప గౌడ్, జ్ఞానేష్, పన్నగ నాగసేన, భరద్వాజ్‌శెట్టి, అశోక్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, చావడి వెంకటేష్, విజయరామి రెడ్డి, వట్టెప్ప నరసింహులు, మల్లికార్జునరెడ్డి, యోబు తదితరులు పాల్గొన్నారు.



## జగన్ తన అవినీతి మరకను
# అందరికి అంటిస్తున్నాడు



**నందికొట్కూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** సి.యం.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో తాను చేసిన అవినీతి అక్రమాల మరకను అందరికి అంటిస్తున్నాడని దానిని ప్రజలు గమనిస్తున్నారని 2024 ఎన్నికల్లో జగన్‌కు ఓటిమి తప్పదని నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేపట్టిన రిలే దీక్షల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి 16 నెలలు జైలులో ఉండి వచ్చాడని అందరు జైలుకు పోవాలనే రాజకీయ కక్షతో స్కిల్ స్కాంలో ఎలాంటి అక్రమాలు జరగకున్న చంద్రబాబుపై కేసులు పెట్టి పైసాచిక ఆనంధం పొందుతున్నాడని, నిరంతరం అభివృద్దే తప్ప కుట్రలు అక్రమాలు చేయని టిడిపి అధినేతపై కేసులు ఎట్టాడని తమకు న్యాస్థానాలపై నమ్మకం ఉందని మానాయకుడు త్వరలో బయటికి వస్తాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబుల్‌రెడ్డి, ఐటిడిపి ముర్తుజావలి, సురేంద్రనాథ్‌రెడ్డి, గిత్తా జయసూర్య, న్యాయవాది నాగముని, మాజీ సర్పంచ్ కలీలుల్లాబేగ్, స్తానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీతాల కోసం ప్రతినెల ఎదురుచూపులేనా
## - ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవస్వామి



**బనగానపల్లె, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధ్యాయులు గత కొన్ని నెలలుగా జీతాల కోసం ప్రతినెల 10 నుండి 15వ తేది వరకు ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తుందని అలా కాకుండా గతంలో మాదిరిగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు 1వ తేదిన జీతాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బనగానపల్లె పట్టణంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయ సంఘం సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాధవస్వామి మాట్లాడుతూ అక్టోబర్ నెల 10వ తేది వచ్చినా చాలా మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇంతవరకు జీతాలు జమ కాకపోవడం చాలా అన్యాయమని పేర్కొన్నారు. ప్రతినెల బ్యాంకులల్లో ఈఎంఐలు కట్టాల్సి ఉండడం జీతాలు సమయానికి పడకపోవడం వల్ల ఎక్కువ పెనాల్టీ కట్టాల్సి వస్తుందని అలాగే ఇంటి బాడుగ, పాల బిల్లు, కూరగాయలు, పండ్లు, సరుకులు, నిత్యవసరాలు తీర్చుకోవడం ఉద్యోగ, ఉపాధ్యాయులకు కష్టతరమైపోయిందని కనుక ప్రతినెల 1వ తేదిన జీతాలు చెల్లించాలని కోరారు. నెలంతా కష్టపడి పనిచేసినా ఉద్యోగ, ఉపాధ్యాయులకు 1వ తేదిన జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కనుక సకాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే 2019 నుండి ఫెయిల్ అయిన 10వ తగరతి విద్యార్థులకు సప్లమెంటరీ ఎగ్జామ్స్ రాయడానికి ఫీజు చెల్లింపును ప్రతిఒక్క విద్యార్థి చెల్లించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒకవేళ విద్యార్థులు చెల్లించకపోతే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చెల్లించాలని అధికారులు ఒత్తిడి చేయడం ఎంతవరకు సబబు అని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల పై విద్యార్థుల ఫీజులు కట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపే అధికారులు కట్టకపోయిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కట్టాలని చెప్పడం కంటే ప్రభుత్వమే ఎటువంటి ఫీజు చెల్లించకుండా విద్యార్థులు పరీక్ష రాసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పాఠశాల నిర్వహణనకుగాను నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బనగానపల్లె ఏపీటీఎఫ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మండల అధ్యక్షులు జె.వెంకటకృష్ణుడు అధ్యక్షతన సమావేశంలో జిల్లా సహ అధ్యక్షులు ఎం.మధుసూదన్‌రావు, రాష్ట్ర కౌన్సిలర్ సుబ్బరాయుడు, సంఘ సభ్యులు కె.రమేష్, కె.శేఖర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మస్తాన్‌వలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

**చాగలమర్రి, అక్టోబర్9, ప్రభాతవార్త:** టీడీపీ జాయతీ అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరగా విడుదలై ఇంటికి రావాలని నెల్లూరుజిల్లా కసుమూరులోని మస్తాన్‌వలి దర్గాలో టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్ బాషా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన చరవాణిలో మాట్లాడుతూ అల్ల దయతో చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకురావాలని మస్తాన్‌వలి దర్గాలో ప్రత్యేక ఫాతేహాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రిపట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్ ముల్లా అజీమొద్దిన్, పట్టణ ఉపాధ్యక్షులు ముల్లా షబూల్‌మొహిద్దీన్, ప్రచార కార్యదర్శి ముల్లా గఫార్, వాణిజ్యశాఖ ఆకుల ఇర్షాద్, టీడీపీ నాయకులు నూర్ బాషా, ప్రజాశక్తి విలేకరి మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూనగర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**పగిడ్యాల, అక్టోబరు 9, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, జెడ్పీటిసి పుల్యాల దివ్య మాట్లాడుతూజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఒక వరమంలాంటిదన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భారతి, మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య, వైద్యాధికారులు, ఆరోగ్యసిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు, గ్రామసచివాలయం సిబ్బంది. ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోస్టల్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**చాగలమర్రి, అక్టోబర్9, ప్రభాతవార్త:** దేశంలో పోస్టల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పోస్టమాస్టర్ ప్రభాకర్‌రెడ్డి, ఏఐటీఈయు గ్రూప్ రీజన్ కార్యదర్శి మనోజ్ కుమార్ కోరారు. సోమవారం చాగలమర్రి పట్టణంలోని తపాలాశాఖ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ సర్కిల్ పరిధిలో మూసివేయబడిన 30పోస్టాఫీస్‌లను వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కార్యాలయాల్లో వాడే సిస్టమ్స్, ప్రింటర్స్ మరమ్మతులకు గురైనప్పుడు సిబ్బంది ఇబ్బంది లేకుండా సర్వీసులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. టార్గెట్ పేరుతో ఉద్యోగులను మానసిక ఒత్తిడికి గురిచేయకుండా చూడాలన్నారు. పోస్ట్‌మెన్లకు ఇచ్చే బ్యాగులను వెంటనే అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు వెంకటేష్, నాయక్, శ్రీనివాసులు, రవి, వెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు డైల్ యువర్ డియం

**నందికొట్కూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** ప్రయాణికుల సమస్యలు, సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు మంగళవారం ఆర్టీసీ కార్యాలయంలో డైల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా డిపో మేనేజర్ నాగేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారికి మెరుగైన సౌకర్యం కల్పించేందుకు మీ అమూల్యమైన సలహాలు ఇవ్వవచ్చునని ఆయన తెలిపారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు మేనేజర్ ఫోన్ నెం. 9959225799కు కాల్ చేసి మాట్లాడ వచ్చునని తెలిపారు.

## హోరాహోరీగా తలబడుతున్న ఖో-ఖో క్రీడాకారులు



**పగిడ్యాల, అక్టోబరు 9, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జూనియర్ ఖో-ఖో క్రీడాకారుల ఎంపిక మండల కేంద్రమైన పగిడ్యాల జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో సోమవారం నిర్వహించిన ఖో-ఖో క్రీడాకారులు హోరాహోరీగా తలబడ్డారు. నువ్వా నేనా అనేరీతిలో పోటీ పడటంతో కొద్దిసేపు నిశబ్ధవాతావరణం మరికొద్దిసేపు ఈలలకేరింతలతో క్రీడామైదానం మారుమ్రోగింది. ఖో-ఖో క్రీడాపోటీలను తిలకించేందుకు సమీపంలోని క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో క్రీడామైదానం కిక్కిరిసిపోయింది. రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో చిత్తూరు జిల్లా యాదమర్రిలో ఈనెల 20నుండి 22వతేదీవరకు జరిగే ఖో-ఖో పోటీలలో పాల్గొనడం జరుగుతుందనీ జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శంకర్, ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి, అధ్యక్ష కార్యదర్శి శంకర్, ప్రభాకర్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సర్పంచ్ పెరుమాల శేషన్న, సుబ్బారెడ్డి, పీడి కృష్ణ, పీఈటీలు, రాగన్న, శ్రీధర్‌కుమార్, తిరుపతయ్య, ఉపాధ్యాయులు రమణారావు, జాతీయ కబడ్డీక్రీడాకారుడు బొగ్గుల మోక్షేశ్వరరెడ్డి, జాతీయ ఖో-ఖో క్రీడాకారుడు రవినాయక్, క్రీడాశ్రీ తోకల పీతాంబరరెడ్డి, గుంపుల వెంకటేశ్వర్లు, శివ క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ విప్లవకారుడు చెగువేరాకు ఘననివాళి

**బేతంచెర్ల, అక్టోబర్9, ప్రభాతవార్త:** ప్రపంచ విప్లవకారుడు చెగువేరా 56వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఐవైఎఫ్ నాయకులు సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక సీపీఐ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, ఏవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉదయ్‌కుమార్, మధుకుమార్‌లు మాట్లాడుతూ 1928లో అర్జెంటీనాలో జన్మించిన చెగువేరా వైద్యవిద్యను చదివి ప్రపంచానికి పట్టిన చీడపీడలను వదిలించడం కోసం గెరిల్లా పోరాటంతో పోరాట పటిమ చూపిన విప్లవకారుడని కొనియాడారు. 9నెలల పాటు ప్రజలు అనుభవిస్తున్న కష్టాలను తెలుసుకోవడం కోసం లాటిన్ అమెరికాలో ఎన్నో కష్టాలను ఓర్చి మోటర్ సైకిల్‌యాత్ర నిర్వహించడంతో ఆయన జీవిత గమ్యం మారిందన్నారు. క్యూబాలో ప్రజలు ఎదుర్కొంటున్న బాధలను సాటి విద్యార్థి ఫెడల్‌క్యాస్ట్రోతో క్యూబా పై దాడికి శిక్షణ ప్రారంభించి 82 మందితో సాయుధ దళాన్ని తయారుచేసి పోరాడిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. ఆయన స్ఫూర్తితో హక్కుల కోసం ప్రతిఒక్కరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏవైఎఫ్ మండల నాయకులు యల్ల కృష్ణ, దిలీప్, శ్రీకర్, భాస్కర్, హరిప్రదీప్, మనోహర్, శరత్, నందు, విజయ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానంకు వెండి వస్తువులు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్09, ప్రభాతవార్త :** శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లకు సోమవారంనాడు పాలా పెంచలయ్య, నెల్లూరు వారు పలు వెండి వస్తువులను దేవస్థానానికి అందజేసారు. రెండు వెండి ఉద్ధరిణలు, అయిదు వెండి గిన్నెలు, రెండు తీర్థపు గిన్నెలు, మూడు వెండిప్లేట్లు వీరు సమర్పించడం జరిగింది. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వాచన మండపంలో దాతలు ఈ వెండి వస్తువులను పర్యవేక్షకులు స్వాములుకు అందజేసారు. ఈ సందర్భంగా దాతలు మాట్లడుతూ వీటి విలువ మొత్తం రూ.2,32,901/-లు అని తెలిపారు. అనంతరం దాతలకు వేదాశీర్వచనం చేసి వారికి శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేయడం జరిగింది.

## 27వ రోజుకు చేరుకున్న
## తెలుగుతమ్ముళ్ల రిలేనిరాహార దీక్షలు

**పత్తికొండ, అక్టోబరు 9, ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆద్వర్యంలో స్థానిక నాలుగు స్థంబాల కూడలిలో తెలుగు తమ్ముళ్ళు చేపడుతున్న రిలేనిరాహార దీక్షలు సోమవారం 27వ రోజుకు చేరుకున్నాయి. తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడాన్ని ఖండిస్తూ నలకదొడ్డి నాయకులు రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. నలకదొడ్డి యువకుడు వీరేష్ అరగుండుతో నిరసన తెలిపారు. ఈ దీక్షల్లో సూర్యనారాయణ, బత్తిన మస్తానీ, బత్తిని మల్లయ్య, కురుకుల రామలింగప్ప, బత్తిని మల్లికార్జున, కె కుబేరుడు, మధుసూదన్, మాల అంజనేయ, కురుకుల రామాంజనేయులు, మసీద్ పురం సుంకన్న, మహానంది, బోయ మహేష్, దేసాయి గంగారావు, నెలగొండ రామలింగప్ప, కురుకుల నాగరాజు, వార్డుమెంబర్ కూరకుల కృష్ణ, దాలే ఎర్రిస్వామి, దాలే లక్ష్మీనారాయణ, దూదేకుల గౌస్‌పీరా, కురుకుల పులికొండ, హరిజన మస్తానీ, హరిజన మహేంద్ర, ఎల్లప్ప, అంజినయ్య, నెలగొండ లక్ష్మీనారాయణ, బోయ నారాయణ, హరిజన పరమేష్, బేగారి లాలప్ప, వీరేష్, బిణిగేరి సిద్దన్న, నల్లరామన్నలు అరగుండు చేయించుకుని నిరసన తెలియజేశారు.

## కన్నడ, ఉర్దూ మీడియం కొనసాగించాలి

**హొళగుంద, అక్టోబరు 9, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కన్నడ, ఉర్దూ మీడియం కొనసాగించాలని ఎంపిపి తనయుడు ఈసా, సలాం, సుభాన్, ఇర్ఫాన్, అబ్దుల్ రహిమాన్, అతావుల్లా, హబీబుల్లా మౌలానాలు జిల్లా విద్యాధికారికి సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24విద్యాసంవత్సరం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిబిఎస్ఈ అనుసంధానం చేయబడిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారన్నారు. కేవలం ఇంగ్లీష్ మీడియం మాత్రమే బోధన ఉంటుందని తెలియజేయడంతో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయితే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హొళగుందలో 1961నుండి కన్నడ, 2009 నుండి ఉర్దూ మీడియంలలో విద్యార్థులు విద్యాభోధన చేస్తున్నారన్నారు. హొళగుంద కర్ణాటక రాష్టానికి సరిహద్దుగా ఉండడం వలన ఇక్కడి ప్రాంతం వారు ఎక్కువగా కన్నడ మీడియం చదవడానికి ఇష్టపడుతున్నారన్నారు. గతంలో పాఠశాలలో కన్నడ మీడియం చదివిన విద్యార్థులు పొరుగు రాష్ట్రం కర్ణాటకలో ఉద్యోగులు కొనసాగించి పాఠశాలకు సహాయ, సహకారాలు అందచేస్తున్నారన్నారు. ఆలూరు నియోజకవర్గంలో అత్యధికంగా ముస్లిం మైనార్టీలు ఉండే హొళగుంద గ్రామంలో ముస్లిం మైనార్టీలు విద్య, ఆర్థిక పరంగా చాలా వెనుకబడి ఉన్నారని , ముస్లిం మైనార్టీలు ఉర్దూ చదువుకోవడానికి 35కి.మీల ప్రయాణం చేయాల్సి ఉందని గ్రామంలో ఎక్కువ మంది ముస్లింలు వ్యవసాయ కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత పిల్లలకు ప్రాథమిక దశ నుండే ఉర్దూ, కన్నడ మీడియం విద్యను అభ్యసించి ఉన్నత పాఠశాలకు వస్తున్నారన్నారు. అకస్మాత్తుగా సిబిఎస్ఈ పేరిట ఆంగ్లమాధ్యం ప్రవేశపెట్టడం బలవంతంగా రుద్దడమేనని అన్నారు. విద్యార్థులు సిబిఎస్ఈ విద్యను స్వీకరించడానికి మానసికంగా సిద్దంగా లేరని వారు తీవ్ర ఒత్తిడికి లోనయ్యే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై పునరాలోచించి కన్నడు, ఉర్దూ విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు.

## 'రా'రెత్తిస్తున్న భానుడు..!

(తరువాయి)

**సాధారణ ఉష్ణోగ్రతల్లో స్పష్టమైన మార్పులు:**

సాధారణంగా వర్షాకాలంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడమో లేదా సాధారణ ఉష్ణోగ్రతల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి.. ముఖ్యంగా నైరుతీ రుతుపవనాలు ఎక్కడికంటే అక్కడ వ్యాపించి ఉండడం, అల్పపీడనాలు ఎక్కువగా ఏర్పడుతున్న నేపథ్యంలో ఉష్ణోగ్రతలు చల్లగా ఉంటాయి.. కానీ ఏ ఏడాది మాత్రం దానికి భిన్నంగా వర్షాలు తక్కువగా పడటం, వాతావరణంలో భిన్నమైన మార్పులు వచ్చిన నేపథ్యంలో ఎండల తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది..

నిన్నటి మొన్నటి వరకు నైరుతీ రుతుపవనాలు విస్తరించి ఉండటం, ఎప్పటికప్పుడు అల్పపీడనాలు ఏర్పడుతూ అక్కడక్కడ వరుసగా వర్షాలు కురుస్తుండడంతో వాతావరణం చల్లగానే అనిపించింది. అయితే నైరుతీ రుతుపవనాలు వెనక్కి మల్లుతున్న సందర్భంగా ఎండలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి.. ప్రస్తుతం సాధారణం కంటే 2 నుండి 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళన కలిసిస్తున్న అంశం.. ఈ నెల మొదటిలో గరిష్టంగా 32 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా కనిష్టంగా 28 శాతం ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రెండవ తేదిన గరిష్టంగా 32 డిగ్రీలు, మూడవ తేదిన గరిష్టంగా 34 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలుస్తోంది.. అలాగే 6, 7 తేదీ శనివారం రోజు కూడా ఉష్ణోగ్రతలు ఎక్కువగానే నమోదయ్యాయి.. అయితే 8వ తేది మాత్రం గరిష్టంగా 37 శాతం ఉండ తీవ్రత నమోదుకాగా కనిష్టంగా 29 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు అయింది.. గతంలో కనా న్న భిన్నంగా సోమవారం అత్యధికంగా 38.5 డిగ్రీలు, కనిష్టంగా 29 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదవుడం ఆందోళన కలిస్తుంది.. నవంబరు నెలాఖరు వరకు ఇదే పరిస్థితి కొనసాగవచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.. శీతాకాలం ప్రారంభమైతే ఉష్ణోగ్రతల్లో తగ్గుదల మార్పు కనపడవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు.. అయితే పొలంలో పైరులు వేసుకున్న రైతన్నలు మాత్రం వర్షం కోసం ఇంకా ఆకాశం వైపు చూస్తునే ఉన్నారు.. వేసిన పంటలు చేతికి రాకపోవడంతో అవస్థలు పడుతున్నారు.. వరుణుడు ఇప్పటికైన కనికరించి రైతన్నలను ఆదుకోవాలని అందరం ఆశీద్దాం..

## గ్రామప్రజలు డిజిటల్ సేవలు వినియోగించుకోండి

**హొళగుంద, అక్టోబరు 9, ప్రభాతవార్త :** గ్రామ ప్రజలు డిజిటల్ సేవలు వినియోగించుకోవాలని ఏపిజిబి బ్యాంకు జనరల్ మేనేజర్ పి రాజేందర్, బ్రాంచ్ మేనేజర్ గోపిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ గోపి ఆద్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఏపిజిబి బ్యాంకు హెబ్బటం శాఖ నందు ఆర్థిక, సాంకేతిక, అక్షరాస్యతపై అవగాహన కల్పించామన్నారు. డిజిటల్ సేవలు ఎలా వినియోగించుకోవాలి, వాటిపై అవగాహన గుర్తించి క్లుప్తంగా తెలియజేశామన్నారు. ఇటీవల గ్రామానికి చెందిన హరిజన రామాంజనేయులు మృతిచెందడం జరిగిందని అతను పిఎంకెజెబివై, పిఎంఎస్‌బివై స్కీంలో జాయిన్ అవడంతో నామిని అయిన మృతుడి భార్య హరిజన జ్యోతికి రూ.4లక్షలు చెక్కును అందచేసినట్లు తెలిపారు. ప్రతిఒక్కరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్కీంలో జాయిన్ అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిడిఎం నాబార్డు ఎం సుబ్బారెడ్డి, బ్యాంకు సిబ్బంది భీమా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎండిన పంటలను పరిశీలించి
## తక్షణమే కరువు ప్రకటించాలి

**దేవనకొండ, అక్టోబరు 9, ప్రభాతవార్త :** ఎండిన పంటలను పరిశీలించి తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసారావు, రైతుసంఘం సీనియర్ నాయకులు కండప్పలు డిమాండ్ చేశారు. సోమవారం తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఎండిన పంటలను పరిశీలించి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రాజశేఖర్ ఆద్వర్యంలో రైతులు, కార్యకర్తలతో కలిసి స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం నాటి నుండి అరకొర వర్షాల వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంటలు సాగు చేసుకున్నారన్నారు. పంటలు వేసుకున్న తర్వాత సకాలంలో వర్షాలు కురవకపోగా పంట చేతికందే పరిస్థితి కనిపించడం లేదన్నారు. కావున తక్షణమే నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.30వేలు పరిహారం చెల్లించి, పంటల భీమా పథకాన్ని పూర్తిస్థాయిలో వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ప్రసాద్, సుల్తాన్, రామాంజి, రామాంజనేయులు, తిమ్మప్ప, నరేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న
## మధ్య దళారులపై చర్యలు తీసుకోవాలి

**ఆస్పరి, అక్టోబరు 9, ప్రభాతవార్త :** హౌసింగ్ లబ్దిదారుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న మధ్య దళారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆద్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ లబ్దిదారుల నుండి మధ్య దళారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఒక్కొక్క లబ్దిదారుడి నుండి రూ.30వేల నుండి రూ.40వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. నాలుగేళ్ల గడుస్తున్నా ఇంతవరకు జగనన్న హౌసింగ్ లబ్దిదారులకు ఇల్లు నిర్మించలేదని జగనన్న కాలనీలో గుంతలు తవ్వి వదిలేశారన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా తాను అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రతిఒక్కరికి ఇంటి స్థలాలు, ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పడం జరిగిందని కానీ ఇంతవరకు జగనన్న కాలనీలో ఎక్కడా ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదన్నారు. దీంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఒకసారి ప్రభుత్వమే నిర్మించి ఇస్తామని, మరోసారి లబ్దిదారుల అకౌంట్లకు డబ్బులు ప్రభుత్వం ఇస్తుంది సొంతంగా ఇల్లు కట్టుకోవాలని చెబుతూ లబ్దిదారులను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. ఆస్పరి మండలంలో అధికారుల పేరు చెబుతూ మధ్య దళారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ యధేచ్చగా దోపిడీ చేస్తున్నారని ఇంత జరుగుతున్నా మండల అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని దీనిపై సమగ్ర విచారణ చేసి భాద్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్, సీనియర్ నాయకులు అంజనేయ, బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, సిన్నేటి తాత, ఏఐవైఎఫ్ నాయకులు రమేష్, రంగప్ప, లక్ష్మన్న తదతరులు పాల్గొన్నారు.

## గేరిల్లా యోధుడు..చెగువేరా..!

:- డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా



**ఆలూరు, అక్టోబరు 9, ప్రభాతవార్త :** ఆఖరి క్షణం వరకు పోరాడిన ధీరుడు..కోట్లమంది యువత గుండెల్లో నిలిచిన గేరిల్లా యోధుడు..చెగువేరా అని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆద్వర్యంలో ప్రపంచ విప్లవకారుడు చెగువేరా చిత్రపటానికి డివైఎఫ్ఐ మాజీ నాయకులు గౌస్ దేశాయి, పిఎస్ రాధాకృష్ణలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి విముక్తి కోసం భౌగోళిక సరిహద్దులతో సంబంధం లేకుండ అమెరికన్ సామ్రాజ్యవాద దోపిడికి వ్యతిరేకంగా ఆఖరిక్షణం వరకు పోరాడిన ధీరుడు చెగువేరా అన్నారు. చెగువేరా..మనసున్న డాక్టర్, మహాకవి, గొప్ప రచయిత, ప్రాణమిచ్చేస్నేహితుడు అని క్యూబా అభివృద్ధి కోసం పోరాడిన యోధుడు అన్నింటికి మించి అమెరికన్ సామ్రాజ్యవాదులకు సింహస్వప్నమని ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. చెగువేరా అర్జెంటినాలోని రోచారియాలో 1928 జూన్ 14న జన్మించారన్నారు. వైద్యశాస్త్రంలో పట్టభద్రుడయ్యాడని చెగువేరా తన మిత్రులతో కలిసి లాటిన్ అమెరికన్ మొత్తం మోటార్ యాత్ర ద్వారా చుట్టేశారన్నారు. అప్పుడే అమెరికన్ సామ్రాజ్యవాద కంపెనీలు ప్రజలను ఎలా దోచుకుంటున్నాయో..చెగువేరాకు అర్థమైందన్నారు. ఈ దోపిడీని అరికట్టి పేదప్రజలకు అండగా నిలబడాలని మోటార్ సైకిల్ యాత్రలో ఒక నిర్ణయానికి వచ్చారన్నారు. వైద్యుడిగా కొంతమంది రోగులకు వైద్యం చేసే బదులు సమాజానికి పట్టిన అత్యంత ప్రమాదకరమైన జబ్బును వదిలించాలనుకున్నాడు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి క్యూబాలో విప్లవాన్ని విజయవంతం చేశాడన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఎవరికి అన్యాయం జరిగినా స్పందించగలగాలని నేడు ఈ మాటే కోట్లాదిమంది యువతకు ఆదర్శంగా మారిందన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని, అణచివేతను యువత ప్రశ్నించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్, నాయకులు రాకేష్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పోతురాజు, నాయకులు గిరిమూర్తి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'భగవద్గీతను బోధించిన శ్రీకృష్ణుడే జగద్గురువు ..'

**కొలిమిగుండ్ల, అక్టోబరు 9, ప్రభాతవార్త :** నిజమైన జ్ఞానంతో మనిషి అనుసరించదగిన భగవద్గీతను బోధించిన శ్రీకృష్ణుడే నిజమైనజగద్గురువు అని త్రైత సిద్ధాంత, ప్రభోధ సేవా సమితి తాడిపత్రి కమిటీ అధ్యక్షులు బాలయ్య పెర్కొన్నారు. సోమవారం కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాల, కొలిమిగుండ్ల, నాయినిపల్లె గ్రామాల్లో ప్రత్యేక ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆసక్తి కలిగిన భక్తులకు భగవద్గీత గ్రంధాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గంగాధర్, హేమంత్, రామానంద, శ్రీనివాసులు, వీరయ్య, చంద్రుడు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

- వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చిన ట్రాఫిక్ సీఐ



**ఆదోనిలీగల్, అక్టోబర్09, ప్రభాతవార్త ;** వాహనాలు నడిపే ప్రతివ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని ఆదోని ట్రాఫిక్ సీఐ ఎం.పార్థసారథి సూచించారు. సోమవారం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. తాగి వాహనాలను నడపరాదన్నారు. ర్యాష్ డ్రైవింగ్ వద్దు, సక్రమంగా వాహనాలను నడపాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా కుటుంబ సభ్యులను గుర్తు చేసుకోవాలని, వాహనాలను పరిమిత స్థాయిలో నడపాలని పలు సూచనలు చేశారు. ప్రాణం విలువ చాలా గొప్పదని, నినాదనమే ప్రధానమని సూచించారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**పత్తికొండ, అక్టోబరు 9, ప్రభాతవార్త :** కోర్టులో దాఖలు చేసే ప్రతి పిటిషన్‌పై రూ.20ల స్టాంపులు వేయాలని ఏపి బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం పత్తికొండలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి రంగస్వామిలు మాట్లాడుతూ రాష్ట్ర బార్ అసోసియేషన్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. కర్ణాటక రాష్ట్రంలో వెల్ఫేర్ స్టాంపు రూ.30లు ఉండగా ఏపిలో మాత్రం రూ.100లకే పెంచారన్నారు. ఇప్పుడు మళ్లీ పిటిషన్లపై వేసే స్టాంపులను రూ.20లు పెంచడం సరికాదన్నారు. దీనివల్ల న్యాయవాదులపై భారం పడుతుందన్నారు. బార్ అసోసియేషన్ల అభిప్రాయాలు తీసుకోకుండ రాష్ట్ర కమిటీ ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకోవడం తగదన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రెండ్రోజుల పాటు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి జూనియర్
## ఖో- ఖో పోటీలకు ఎంపికైన క్రీడాకారులు





**పగిడ్యాల, అక్టోబరు 9, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో సోమవారం ఖో-ఖో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూల నుండి బాలురు, బాలికలు ఖో-ఖో పోటీలలో 200 మంది పాల్గొన్నారు. ప్రతిభగల బాల, బాలికలను రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు బాలురు 18మంది, బాలికలు 18మంది మొత్తం 36మంది ఎంపికైనట్లు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి, అధ్యక్ష, ప్రధానకార్యర్శిశంకర్, ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రంలో సర్పంచ్ పెరుమాల శేషన్న, పీడీ కృష్ణ, పీఈటి రాగన్న, శ్రీధర్‌కుమార్, తిరుపతయ్య, క్రీడాశ్రీ తోకల పీతాంబరరెడ్డి, జాతీయ కబ్బడీ క్రీడాకారుడు బొగ్గుల మోక్షేశ్వరరెడ్డి, గుంపుల వెంకటేశ్వర్లు, శివ, భాస్కరరెడ్డి, మద్దిలేటిరెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

## 'దోమల నివారణకు చర్యలు ..'



**పెట్నికోట(కొలిమిగుండ్ల), అక్టోబరు 9, ప్రభాతవార్త :** మండలంలోని పెట్నికోట, నాయినిపల్లె గ్రామాల్లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాఘవరెడ్డి వెల్లడించారు. ఎంపిడిఓ ప్రసాదరెడ్డి, ఇఓపిఆర్‌డి ఆదేశాలమేరకు గ్రామంలో ఫాగింగ్(పొగ వదలడం) చేపట్టినట్లు వెల్లడించారు. మురికి కుంటలు, సైడ్ కాలువల్లో దోమలు వృద్ధి చెందకుండా ద్రావణం పిచికారి చేయనున్నట్లు రాఘవరెడ్డి తెలిపారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుడు మౌలాలి, సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరంలాంటిది : ఎంఎల్ఏ



**52-బసాపురం(మంత్రాలయం), అక్టోబర్ 9 ,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు ఓ వరంలాంటిదని ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధ ంగా ఆరోగ్య సేవలను నిరుపేదల ఇంటివద్దకే వెళ్లి చేయడం చాలా గర్వించదగ్గ విషయమన్నారు.అనంతరం గర్భవతులను అశీర్వదించారు.ఐసిడిఎస్ అధికారులు ఏర్పాటు చేసి నస్టాల్ ్స ను పరిశీలించారు.వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులను పంపిణీ చేశారు.అంతకుముందు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు,కార్యకర్తలు, అబిమానులు ఎంఎల్‌ఏకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లక్ష్మికాంత్‌రెడ్డి, తశరథరెడ్డి,సర్పంచ్ రాఘవరెడ్డి,ఎంపిడిఓమణిమంజరి తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను గడువులోపు పరిష్కరించాలి

:- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**ఆదోని రూరల్,అక్టోబరు 9,ప్రభాతవార్త :** స్పందనలో వచ్చిన అర్జీలను గడువులోపు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందనలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరచాలన్నారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ వారంలోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బియాండ్ ఎస్ఎల్‌ఏ లోకి వెళ్లకుండ స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. గ్రామస్థాయిలో పూర్తయ్యే సమస్యలు డివిజన్ స్థాయి వరకు వస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారాలపై నిర్లక్ష్యం చూపొద్దని కిందిస్థాయి అధికారులకు సూచించారు. నాణ్యతతో గ్రామస్థాయిలోనే సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం ఆయా మండలాల నుండి వచ్చిన భాదితులు తమ సమస్యలను అర్జీల రూపంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు రామయ్య,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య,డిఎల్‌డిఓ నాగేశ్వరరావు,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చేతన్ ప్రియ,ఎస్‌సి వెల్ఫేర్ సుధాకర్,ఉప తహశీల్దార్ వలిభాష తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాల వాటా కోసం పల్లెల్ని మేలుకొల్పుదాం



**ఆదోని,అక్టోబరు 9,ప్రభాతవార్త :** కృష్ణా జలాల వాటా కోసం పల్లెల్ని మేలుకొల్పాల్సిన సమయం ఆసన్నమైందని ఏపిడిఎ కన్వీనర్ ఆదినారాయణ,ఆర్‌సిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి,కాటన్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటరామిరెడ్డి, ఆర్‌సిసి నాయకులు ఎల్లార్తి అర్జున్‌లు అన్నారు. సోమవారం ప్రజా సంఘాల ఆద్వర్యంలో పట్టణంలో జరిగిన నిరసన దీక్షకు పిలుపునిచ్చారు. ఈ దీక్షకు టిడిపి,జనసేన పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిజేష్ ట్రిబ్యునల్‌పైన కేసులు నడుస్తున్నా తిరిగి అదే కమిటీకి భాధ్యతలు అప్పజెప్పడం దేనికి సంకేతమన్నారు. ఈ పంపిణీలో ఆర్‌డిఎస్ కుడి కాలువకు,వేదావతికి 8టిఎంసిలు కేటాయించాలని,పులికనుమ సామర్థ్యం 5టిఎంసిలు పెంచాలని కోరారు. మేలికనూరు వరద కాలువ నిర్మించాలన్నారు. ఒకవైపు కరువు,మరోవైపు నీటి ఎద్దడి వెరసి రాయలసీమ రైతులు చావు అంచులకు వెళ్లడం ఖాయమన్నారు. నిర్మించాల్సిన ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టి మరోవైపు నీటి పంపిణీ అంటూ కేంద్రం ఆడుతున్న డ్రామాలకు తెరదించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వేదావతి కట్టకుండ ఈ ప్రాంత రైతులను వలసల పాలు చేస్తున్న ప్రభుత్వాలు రైతుల పక్షపాతులం అని చెప్పుకునే అర్హత లేదన్నారు. పరిశ్రమలకు నీరిస్తున్న ప్రభుత్వాలు పంటపొలాలకు ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ప్రజలందరు దీనిని తీవ్రంగా నిరసించాలని కోరారు. ఇక్కడి పరిశ్రమలు మూతపడడానికి కారణం పంటలు లేకపోవడమేనని అన్నారు. అందుకే ఉపాధి లేక వలసలు పెరిగాయన్నారు. అనంతరం తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి మద్యం,ఇసుక తప్ప రైతులు పట్టరన్నారు. అందుకే రాజకీయ మార్పు కోసం ఉద్యమించాలన్నారు. తెదేపా నాయకులు దేవేంద్రప్ప,భాస్కర్‌రెడ్డిలు మాట్లాడుతూ గతంలో వేదావతిని చంద్రబాబు ప్రారంభిస్తే జగన్ ప్రభుత్వం దానికి సమాధి చేసిందన్నారు. అలాగే జనసేన నాయకులు తాహెర్‌వలి, పులిరాజు,పిడిఎస్‌ఓ జిల్లా కన్వీనర్ తిరుమలేష్‌లు మాట్లాడారు. ఈ దీక్షలో జంగమ సంక్షేమ సంఘం నాయకులు బద్రిస్వామి,జగదీష్,జైభీం యువజన సంఘం నాయకులు బసవ,అనిల్,వీరశైవ సంఘం నాయకులు మంజునాథ్, ఆర్‌సిసి నాయకులు శాంతరాజు,నాగేష్,రాయలసీమ కళావేదిక నాయకులు రామ్‌చరణ్,గోవిందన్న,అంజలినాయుడు,షేక్షావలి,బసాపురం శేఖర్,కమ్మరచేడు బసవరాజు,ఉరుకుంద, విజయ్,రామాంజి తదితరులు పాల్గొన్నారు. సుమారు 200 మంది దీక్షలో పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలో అంగన్‌వాడీల్లో మెరుగైన వసతులు

-పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి,అక్టోబర్9,ప్రభాతవార్త :** జగనన్న ప్రభుత్వంలో అంగన్‌వాడీల్లో మెరుగైన వసతులు కల్పించడం జరిగిందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటశ్రీదేవి అన్నారు.వెలగపూడి అసెంబ్లీ కమిటీ హాల్ ఆవరణలో సోమవారం మహిళ,శిశుసంక్షేమ, వికలాంగుల, వయో వృద్దుల సంక్షేమ కమిటీ ఛైర్మెన్,శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అధ్యక్షతన ఆయా శాఖల ప్రగతిపై చర్చించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యురాలైన పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగనన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలికవసతులు మెరుగుపరచారన్నారు.పిల్లల్లో సైతం మేధస్సు పెరిగిందన్నారు.అదేవిధంగా గర్భిణీలకు ఇంటి వద్దకే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి,బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా,అనపర్తి ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి,ఎంఎల్సీలు వరుద కళ్యాణి,కల్పనరెడ్డి,అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ వనితరాణి,అసిస్టెంట్ సెక్రటరీ రజనీ,ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మీ,హెల్త్ అండ్ ఫ్యామిలీ కమీషనర్ నివాస్,వెల్ఫేర్ డైరెక్టర్ ప్రసాద్,డిప్యూటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిత్యం పోరాటం

- మాజీ ఎంఎల్ఏ బుడ్డా

: నియోజకవర్గంలో నాయకులో, కార్యకర్తలో ఎన్నలేని అభిమానం

: 27వ రోజు సామూహిక రిలేనిరహారదీక్షకు మొదటి ప్రాధాన్యత

: తెలుగు తమ్ములలో క్యాడర్ నమ్ముతూ రాజకీయం

: శ్రీశైలం నియోజకవర్గంలో పసుపుమయంగా మారీన తెలుగుదేశం జెండా

: అవినీతి పరులే రాజ్యం ఏళ్లుతుంటే నిజాయితి పరుల కోసం పోరాటం



**ఆత్మకూరు అక్టోబర్9,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులకు నిరసనగా 27వ రోజు సామూహిక రిలేనిరహారదీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతునే ఉన్నాయి. సోమవారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటిలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుతమ్ముళ్లు పెద్దఎత్తున్న దీక్షను కొనసాగించారు. ఈ దీక్షలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు సంఘీబావం తెలిపేందుకు మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి వారితో పాటు కలసిదీక్షను కొనసాగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా మాట్లాడుతూ అవినీతి పరులు రాజ్యం ఏళ్లుతుంటే నిజాయితి పరులు ఎలాంటి మచ్చలేకుండా బయటికి వచ్చే విదంగా న్యాయస్థానంను అశ్రయించడం జరుగుతుందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలు ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ గెలుపుకు ముందుకు దూసుకెళ్తాందని గుర్తు చేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో యువకులకు, దీక్షలతో ఎంతో ఉత్సహాంను అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులను ప్రపంచదేశాలు నిరసన జ్వాలాలతో కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బందిపోటుల రాజ్యం మొదలవుతుందని తెలియజేశారు. నియోజకవర్గంలో రోజు రోజుకు పసుపురంగు జెండా శ్రీశైలం గడ్డపై ప్రజా అభిమానం పుంజుకుంటు పార్టీ నాయకులో, కార్యకర్తలో ప్రజాదరణతో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం తెలుగుతమ్ములు సైనికుల్లా కష్టపడుతున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సినియర్ నాయకులు శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ చైర్మెన్ వంగాల శివరామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణు, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, తెలుగు యువత విభాగం ఆర్.సతీష్‌బాబు, వెంకటాపురం టిడిపి నాయకులు రాజేంద్రారెడ్డి, రాంమూర్తి, నాగూర్‌ఖాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## స్పందన కార్యక్రమంలో కమిషనర్ భార్గవతేజ



**కర్నూలుమున్సిపాలిటీ,అక్టోబర్9,ప్రభాతవార్త:** మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఓల్డ్ కౌన్సిల్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమరంలో మున్సిపల్ కమిషనర్ ఏ.భార్గవ్‌తేజ ప్రజలు ఇచ్చినటువంటి సమస్య పత్రాలను స్వీకరించి అదే వేదిక మీద ఉన్న సంబంధిత అధికారులను సమస్యలు పరిష్కరించే విధంగా సూచించడం జరిగింది.సూపరింటెండెంట్ ఇంజనీర్ వేణు,ఇన్‌చార్జ్ సిటీ ప్లానర్ మోహన్,హెచ్‌ఎంవో కె.విశ్వేశ్వరరెడ్డి,మేనేజర్ ఎం.చిన్నరాముడు,విభాగాధిపతులు మరియు ఇతర అధికారులు స్పందన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మహిళ అదృశ్యం - కేసు నమోదు

**బేతంచెర్ల,అక్టోబర్9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన షేక్ జహరాబీ అనే మహిళ అదృశ్యమైందని తండ్రి బుడ్డ ఉసేన్ సాహెబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ సోమవారం తెలిపారు.జహరాబీ ఈనెల 8వ తేదిన ఇంటి నుండి వెళ్లి తిరిగిరాలేదని ఆచూకీ కోసం ఆరా తీసినా ఫలితంలేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## జైలు భరో కార్యక్రమానికి పిలుపు - సోమిశెట్టి



**కర్నూలు న్యూసిటి, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ అదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న నిరాహారదీక్షలో భాగంగా సోమవారం కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ అకెపోగు ప్రభాకర్ అధ్వర్యంలో కర్నూలు రూరల్ మండల పరిధిలోని బి తాండ్రపాడు గ్రామంలో నిర్వహించిన నిరాహారదీక్షలకు మరియు కర్నూలు నియోజకవర్గ ఇంచార్జ్ టీజి భరత్ అధ్వర్యంలో నగర పరిధిలోని ధర్నాచౌక్ వద్ద నిర్వహించిన నిరాహారదీక్షలకు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా సోమిశెట్టి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి నెల రోజులు కావస్తున్నా ఏ ఒక్క అధారం న్యాయస్థానానికి సమర్పించలేదన్నారు. జగన్ ప్రభుత్వం అసలు ఎందుకు అరెస్టుచేశారో, చంద్రబాబునాయుడు గారిని ఏమిచేయాలనుకుంటున్నారో ప్రజలకే అర్థం కావడం లేదన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని వేల కోట్ల అవినీతికి పాల్పడి ఈడికేసుల్లో కూరుకుపోయి 16 నెలలు జైలు జీవితం గడిపి బెయిల్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక అవినీతిపరుడన్నారు. ఒక్క అవకాశమని ప్రజలను రోడ్లపాలు చేశారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, కోట్ల కవితమ్మ, పురుశోత్తమ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, గోవింద్ గౌడ్, గజేంద్ర, గోపాల్‌నాయుడు, కెపె రాంబాబు గౌడ్, విజయ్‌కుమార్, తిరుమల నాయుడు, వెంకటేష్, మాదన్న, గిడ్డయ్య, ఎల్లప్పనాయుడు, రత్నం, రామాంజనేయులు, మధు, శేఖర్,మాబు తదితరులు పాల్గొన్నారు.

## బాబు కోసం మేము సైతం



**చాగలమర్రి,అక్టోబర్9,ప్రభాతవార్త:** చంద్రబాబు కోసం మేము సైతమంటూ రిలే నిరాహార దీక్షలు చేపట్టిన మాజీ మంత్రి భూమా అఖిల ప్రియకు చాగలమర్రి టీడీపీ నాయకులు మద్దతు తెలిపారు. సోమవారం ఆళ్లగడ్డలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి చేరుకుని టీడీపీ నంద్యాల జిల్లా బీసీసెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ఆళ్లగడ్డకు తరలివెళ్లి భూమా అఖిల ప్రియకు మద్దతుగా శిబిరంలో కూర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి తప్పుచేయని చంద్రబాబు నాయుడిని జైలులో పెట్టి ఆనందపడుతున్నారని ఇది ఎంతో కాలం నిలబడదన్నారు.చంద్రబాబు విడుదలయ్యేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కసినేని ఓబులేసు,టైలర్ బాషా,శేఖర్‌రెడ్డి,హర్షవర్ధన్‌రెడ్డి,జిలాని బాషా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు వస్తున్న ప్రజాధారణ చూసి ఓర్వలేకనే అక్రమ కేసులు

:- ఆలూరు టిడిపి ఇంచార్జ కోట్ల సుజాతమ్మ



**ఆలూరు,అక్టోబరు 9,ప్రభాతవార్త** రాష్ట్రంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకు రోజురోజుకు వస్తున్న ప్రజాధారణ చూసి ఓర్వలేకనే అక్రమ కేసులు బనాయించారని ఆలూరు నియోజకరవ్గ టిడిపి ఇంచార్జ కోట్ల సుజాతమ్మ అన్నారు. పట్టణంలో తెదేపా ఆద్వర్యంలో జరుగుతున్న సామూహిక దీక్షల్లో సోమవారం టిడిపి రాష్ట్ర నాయకులు నారాయణరెడ్డి,నారాయణ,మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ కురువ జయరాం,మండల కన్వీనర్లు అశోక్ యాదవ్,విజయభాస్కర్‌గౌడ్,ఉచ్చవీరప్ప, శేషగిరి,దేవేంద్రప్పలు దీక్ష చేపట్టారు. ఈ దీక్షల్లో ఒంటికాలుపై నిలబడి విన్నూత్నంగా నిరసన చేశారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు సిఎం జగన్‌రెడ్డి అప్రజాస్వామ్య విధానానికి పాల్పడుతున్నారన్నారు. ఏ తప్పు చేయని చంద్రబాబును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపడం జగన్‌రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. వచ్చేఎన్నికల్లో వైసిపి అడ్రస్ గల్లంతుకావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్,మల్కన్న,టిడిపి సీనియర్ నాయకులు వెంకటస్వామిగౌడ్,రంగన్న, ఉమాకాంత్ స్వామి,జిల్లా నాయకులు నరసప్ప,భాస్కర్,ఎంపిటిసిలు నరసన్న,సర్పంచ్ ఎల్లప్ప,మంగన్న,రాము యాదవ్, వెంకటేశ్వర్లు,హరి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు వైసిపి నాయకుల సంఘీభావం

-వైసిపి సీనియర్ నాయకులు రాఘవేంద్రరెడ్డి



**మాధవరం(మంత్రాలయం),అక్టోబర్ 9,ప్రభాతవార్త:**ఎక్కడైనా ఒక పార్టీ నాయకులు తప్పులు చేసినా,ఏదైనా బాధలో ఉన్నా,జైలుపాలైనా ఆపార్టీ నాయకులే సంఘీభావం,లేదా మద్దతు తెలుపుతారు.అయితే మంత్రాలయం నియోజకవర్గంలో ఎన్నడూ,ఎక్కడా లేనివిధంగా ప్రతిపక్ష నేత అయిన చంద్రబాబుకుఅధికార వైసిపిపార్టీ నాయకులైన మాజీ కెడిసిసి ఛైర్మెన్ రామిరెడ్డి తనయులు,అధికార వైసిపి నాయకులు రాఘవేంద్రరెడ్డి,రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణరెడ్డిలు సోమవారం సంఘీభావం తెలిపారు.ముందుగా మాజీ ముఖ్యమంత్రి,టిడిపి పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ స్థాపించిన టిడిపి పార్టీ ఆవిర్భావం 1983 నుండి తమ తండ్రిఅయిన రామిరెడ్డితో పాటు తాముకూడా టిడిపి పార్టీలోనే ఉన్నట్లు తెలిపారు.అయితే కొన్ని అనివార్య కారణాల వలన 2019 సం.లో వైసిపి పార్టీలో చేరినట్లు చెప్పారు.అయితే మా పలుకుబడికి అధికార పార్టీవారు మా నాన్నగారికి కెడిసిసి ఛైర్మెన్ పదవిని ఇచ్చినట్లు పేర్కొన్నారు.అయితే స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి,టిడిపి అధినేత చంద్రబాబును అరెస్టు చేసిన విధానం మాకు నచ్చలేదన్నారు.40 సం.ల రాజకీయ అనుభవం,14 సం.ల ముఖ్యమంత్రి,73 సం.ల వయసుగల ప్రపంచం మెచ్చిన నాయకుడిని అరెస్టు చేసిన విధానం మాకు,మా కుటుంబానికి చాలాబాధ కలిగించిందన్నారు. చంద్రబాబు అరెస్టైన నెలరోజుల నుండి మేము,మా కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురయ్యామన్నారు.టిడిపి పార్టీ పెట్టిన భిక్షతో మా కుటుంబంలో మా నాన్న రెండుమార్లు ఎంపిపిగా,మా కుటుంబ సభ్యులు యశోద జడ్‌పిటిసిగా,30 సం,లుగా గ్రామానికి మా కుటుంబ సభ్యులే సర్పంచ్‌లుగా ఉన్నట్లు స్పష్టం చేశారు.బిసిలకు అధికంగా ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ టిడిపి పార్టీయే అన్నారు.చంద్రబాబు అరెస్టును పార్టీలకతీతంగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం చాలా దారుణమన్నారు.త్వరలోనే నియోజకవర్గంలోని తమ నాయకులు,కార్యకర్తలు,అభిమానులతో చర్చించి ఏ పార్టీలో చేరతామన్నది చెబుతామన్నారు.చంద్రబాబు అరెస్టును రాష్ట్ర ప్రజలే కాకుండా దేశ విదేశాల్లోని ప్రజలు కూడా తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు.భారతదేశంలో ఐటి అభివృద్ధి చెందింది అంటే కేవలం చంద్రబాబు పుణ్యమన్నారు.కాబట్టి ఇప్పటికైనా చంద్రబాబును బయటకువిడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి,యువజన నాయకులు రామకృష్ణరెడ్డి,రాకేష్‌రెడ్డి,సర్పంచ్ ఇందిరమ్మ,ఎంపిటిసి ఈరన్న,యాకోబు,ప్రసాద్ కోసిగి,పెద్దకడబూరు,కౌతాళం, మంత్రాలయం తదితర నాలుగు మండలాల్లోని నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎంపిడిఓ



**కౌతాళం,అక్టోబర్ 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఎంపిడిఓ సుబ్బరాజు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు.విధ్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అంటూ హెచ్‌ఎం సావిత్రమ్మను అడిగి తెలుసుకున్నారు.అనంతరం భోజనం నాణ్యతను పరిశీలించారు.విధ్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వీరివెంట సర్పంచ్ శిల్పారెడ్డి,పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ వహీద్,నాయకులు గురునాథ్‌రెడ్డి,దేవిరెడ్డి,అయ్యపురెడ్డి,దశరథరెడ్డి, తదితరులు ఉన్నారు.

## స్పందన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించండి

-నిబంధనల మేరకు అర్జీదారులు సంతృప్తి చెందాలి - జాయింట్ కలెక్టరు



**నంద్యాల, అక్టోబరు 9, ప్రభాతవార్త:** స్పందన దరఖాస్తులపై వెంటనే స్పందించి అర్జీదారులు సంతృప్తి చెందేవిధంగా పరిష్కరించాలని ఇంచార్జీ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ధేశిత గడువులోగ లబ్దిదారుల సమస్యలను పరిష్కరించాలని అందుకు పెద్ద ఎత్తున ఫలితాలు కనబడాలని సూచించారు. గ్రీవెన్స్ పరిష్కరించే అధికారికి లాగిన్‌లో వచ్చిన ధరఖాస్తులను ఏరోజుకారోజు సంబంధిత అధికారి చర్యలు చేపట్టాలన్నారు. అసైండ్ చేయండంలో అశ్రద్ధ వహించిన డేటా ఎంట్రీ అపరేటర్లకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని అదేశించారు. ప్రజాసమస్యల్లో కొన్ని పరిష్కార వినతులు గోస్పాడు మండలం జూలెపల్లె నివాసి నరసింహా తాను వికలాంగుడినని తన భార్య చనిపోయిందని తనకుమార్తెకు జీవనం సాగడం ఇబ్బందిగా ఉందని ఏదైనా ఉపాధి కల్పించాలని కోరారు. రుద్రవరం మండలం వెలగపల్లె నివాసి బద్రి బాల వెంకటన్న తనకు 63 సంవత్సరాలు ఉన్నాయని ఎటువంటి అధారం లేదని వృద్దాప్య పింఛన్ ఇప్పించాలని కోరారు. రు ద్రవరం మండలం పేరురు నివాసి ఎల్లమ్మ తనకు గ్రామంలో సర్వేనం.757/3లో 3.50 ఎకరాల భూమి ఉందని సమీప గ్రామ నాగిరెడ్డి పల్లెకు చెందిన వ్యక్తికి కౌలుకు ఇస్తే ఆ వ్యక్తి భూమిని దౌర్జన్యంగా అక్రమించాడని న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. ఇంకా 184 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో డిఆర్వో పుల్లయ్య, జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చాడంతే నెరవేరుస్తాడంతే....

- అభివృద్ధి పనులకు భూమిపూజ చేపట్టిన యువనేత



**ఆదోనిటౌన్, అక్టోబర్09, ప్రభాతవార్త ;** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి కృషి చేస్తున్నారని, మాట ఇచ్చాడంటే నెరవేర్చి తీరుతాడని ఎమ్మెల్యే తనయుడు జయమనోజ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదోని పట్టణంలోని కార్వన్‌పేటలో అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, యువనేత మనోజ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పర్యటించిన సమయంలో స్థానికులు రోడ్లు వేయాలని విన్నవించారన్నారు. ప్రజల మాట మేరకు నేడు సీసీ రోడ్డు, మురుగుకాలువల నిర్మాణం పనులు చేపట్టేందుకు భూమిపూజ చేయడం జరిగిందని యువనాయకుడు జయమనోజ్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా తమదృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జయమనోజ్‌రెడ్డి బాపురం చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి రామలింగేశ్వరయాదవ్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ హక్కుల పోరాటానికి కార్యచరణ



**నంద్యాల విద్య అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఏపీ రాష్ట్ర సాగునీటి హక్కులను హరించే దిశగా బిజెపి పార్టీ తెచ్చిన చీకటి జిఓను తొలగించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టాలని లేనిచో రాయసీమ వ్యాప్తంగా హక్కుల సాధనకు పోరాటం కొనసాగిస్తామని రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సమితి కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాల మధ్య వివాదాలు సృష్టించి రాజకీయ లబ్ధికోసం బిజెపి పార్టీ విడుదల చేసిన చీకటి జిఓను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన చట్టంలోలేని పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎన్‌జిటి స్టే విధించినా దానికి సహకరించడం ఎంత వరకు సమంజసం అన్నారు. పోలవరం, పట్టిసీమ ద్వారా అదా అయ్యే కృష్ణ జలాలు, ఏపీ నిర్మాణంలో వున్న ప్రాజెక్టలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కృష్ణానది యాజమాన్యం బోర్డు కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష నాయకులు ఈ విషయంపై గళం విప్పాలని డిమాండ్ చేశారు. తమ రాజకీయ స్వార్థం కోసం రాయలసీమను తాకట్టుపెట్టె చర్యలను, పాలకుల వైఫల్యాలను ఎండగడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వైయస్ రెడ్డి, ఏర్వ రామచంద్రారెడ్డి, శ్రీహరి, మహేశ్వర్‌రెడ్డి, పట్నం రాముడు, భాస్కర్‌రెడ్డి, షణ్ముఖరావు, కృష్ణమోహన్‌రెడ్డి, మిద్దూరి సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగే లక్ష్యం - ఎర్రకోట జగన్



**నందవరం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజల ఉన్నతికి ఎంతగానో దోహదపడతాయని, పేద జీవితాల్లో వెలుగే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే తనయుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన నందవరంలో మూడవ రోజున మండలాధ్యక్షుడు జే శివారెడ్డి గౌడ్ అధ్యక్షతన సోమవారం మిట్టాసోమాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కుటుంబాలతో మమేకమై యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యంకు పెద్ద పీట వేశారన్నారు. ఎన్ని అర్థిక అడ్డంకులు వచ్చినా హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తున్నారని కొనియాడారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోమారు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తోట సావిత్రి, ఎంపిడిఓ దశరథరామయ్య, ఏఈ జయన్న, ఈఓఆర్డీ ఈశ్వరయ్య, కార్యదర్శి ప్రసాద్, కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ సచివాలయ సిబ్బంది, మిట్టసోమాపురం వైసీపీ నాయకులు నరసింహులు, తెలుగు నరసింహులు,మాజీ సర్పంచ్ లింగన్న, డీలర్ బొజ్జన్న,లింగన్న, బోయ నరసింహులు,బోయ రామదాసు,వాలంటీర్లు, కార్యకర్తలు, తదితరులు పాలొన్నారు.